


# సూర్య

www.suryaa.com

గురువారం,10 జులై 2025

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

8 పేజీలు


## నేడు మెగా పేరెంట్స్ డే నిర్వహణకు

# సర్వ సన్నద్ధం



**– ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్‌డే సమావేశాలను అందరి సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సూచించారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, విద్యాశాఖ అధికారులతో మెగా పేరెంట్స్ డే నిర్వహణపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈనెల 10వ తేదీన నిర్వహించే మెగా సమావేశాలను నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎటువంటి లోటు పాట్లు లేకుండా చూడాలన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మెగా పిటిఎం

- తరువాయి 2లో..

## జనసేనలోకి నలుగురు ఉమ్మడి ప.గో.జిల్లా

# వైసీపీ జెడ్పీటీసీలు





**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**ఏలూరు, సూర్యబ్యూరో :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకి చెందిన నలుగురు వైఎస్ఆర్సిపి జెడ్పీటీసీలు ఆ పార్టీ నుంచి నుంచి జనసేన లో చేరారు. బుధవారం సాయంత్రం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్ సమక్షంలో వారు చేరారు. ఆయన జనసేన కండువా కప్పి వారందరినీ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జంగారెడ్డిగూడెం జెడ్పీటీసీ

- తరువాయి 2లో..

# మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కేంద్ర మంత్రి వర్మ

### రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేయాలి

**భీమవరం,మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ తీవ్రంగా ఖండించారు. భీమవరంలోని బిజెపి నర్సాపురం పార్లమెంటు కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ సోదరి టిటిడి బోర్డు సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమురెడ్డి ప్రశాంతి రెడ్డికి ప్రతి ఒక్కరూ బాసటగా నిలవాలి అని,సభ్య సమాజం, మహిళలు తలదించుకునేలా ఎమ్మెల్యే

- తరువాయి 2లో..




## ఏలూరు పార్లమెంట్ అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులివ్వండి ..

**కేంద్ర పెట్రోలియం సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్‌కు విజ్ఞప్తి చేసిన ఎంపీ పుట్టా మహేష్**



**ఢిల్లీ/ ఏలూరు,సూర్యబ్యూరో :** ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కార్పోరేట్ సామాజిక బాధ్యత నిధులు (సిఎస్ఆర్ ఫండ్స్)మంజూరు చేయాలని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు న్యూఢిల్లీలోని కార్యాలయంలో కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్‌ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో స్మశాన వాటికలను అభివృద్ధి చేసేందుకు, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన పరికరాలు సమకూర్చడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు


- తరువాయి 2లో..

## చిన్న వెంకన్న గోశాలకు 10 టన్నులు గోదాణ కానుక



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ గోశాల వద్ద గోవులకు మూలపాడు వాస్తవ్యులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు 10 టన్నుల గోదాణను బుధవారం ఉదయం కానుకగా ఇచ్చారు. వారికిసూపరెంటెంట్ కోదండ చార్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అమరావతి నిర్మాణానికి రూ.116లు విరాళంగా ఇవ్వండి





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** అమరావతి నూతన నిర్మాణానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి అన్నారు. పదేళ్ల నవ్యాంధ్ర చరిత్రలో గత ఐదేళ్ల పాలనలో దాదాపు 30 ఏళ్ల అభివృద్ధి వెనక్కి వెళ్లి రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంలో పడింది అన్నారు. సముద్ర కెరటాలే నాకు ఆదర్శంఅని లేచి పడుతున్నందుకు కాదు పడిన లేచినందుకు అన్న స్వామి వివేకానంద వ్యాఖ్యలను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు.

- తరువాయి 2లో..

# పోలీసులకు వైద్య పరీక్షలు

## - సిబ్బంది శారీరక, మానసిక శ్రేయస్సు దృష్ట్యా చర్యలు





**ఏలూరు,మేజర్ న్యూస్** : పోలీసు సిబ్బంది శారీరక, మానసిక శ్రేయస్సు దృష్ట్యా, వారి సంక్షేమం కోసం రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు,జిల్లా పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఉచితఆరోగ్య పరీక్షల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ స్థానిక కామినేని హాస్పిటల్ లో ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, పోలవరం సబ్‌డివిజన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న పోలీసు సిబ్బందికి,అలాగే ఏఆర్, మినిస్టీరియల్ సిబ్బంది, హోంగార్డులకు క్రింద పేర్కొన్న ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందించారు. బ్లడ్ ప్రెజర్, షుగర్,ఈసీజీ,లివర్ ఫంక్షనింగ్ టెస్ట్స్,కిడ్నీ ఫంక్షనింగ్ టెస్ట్స్,లిపిడ్ ప్రొఫైల్,థైరాయిడ్‌టెస్ట్స్,విటమిన్12,సీబీపి,ఇతర ముఖ్యమైన పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందిసంక్షేమమే శ్రేయస్సుకు మార్గం అని, నేటి ఆధునిక యుగంలో వాతావరణంలో మార్పుల వలన యువతలో కూడా హార్ట్ ఎటాక్ లు సంభవిస్తున్నట్లు దాన్ని నిర్మూలించాలి అంటే తరచుగా వైద్య పరీక్షలనునిర్వహించాలని,పోలీస్ సిబ్బంది,కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా పరీక్షలు చేయించాలని, సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేప్రజలకు మెరుగైన సేవలు అందించ గలుగుతరని అన్నారు. ఈ వైద్య పరీక్షలను ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహిస్తారని, రోజుకి వందమంది సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ మొత్తం 1969 మంది సిబ్బందికి వైద్య పరీక్షల నిర్వహణ చేస్తారని, పోలీసు సిబ్బంది నిరంతరం ప్రజల రక్షణ కోసం పని చేస్తుంటారు. వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ హెల్త్ చెకప్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్ డాక్టర్ కొడాలి రామ్ ప్రసీన్,డీఎస్పీ డి శ్రావణ్ కుమార్,ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్,ఆర్.ఐ పవన్ కుమార్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, ఆర్.ఎస్.ఐ సత్యనారయణ, ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

---

## వృద్ధ దంపతుల కుటుంబ సమస్యను పరిష్కారించిన జిల్లా ఎస్పీ

### - పిప్పరలో ఆస్తి విషయంలో ఇబ్బందులు పెడుతున్న కొడుకు,కోడలు



**ఏలూరు,మేజర్‌న్యూస్** : గణపవరం మండలం పిప్పర గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు బసవ ధనలక్ష్మి భర్త సత్యనారాయణ ఇటీవల వారి కుటుంబ ఆస్తి విషయంలో కొడుకు, కోడలు ఇబ్బందులు పెడుతున్న వివాదానికి సంబంధించి తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో, ఈ నెల వ తేదీన జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్‌ని స్వయంగా కలిసి తమ సమస్యను వివరించారు. ధనలక్ష్మికి 1986లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయినట్టు,అదే ప్రమాదంలో వారి కుమారుడికీ శారీరక వైకల్యం ఏర్పడినట్టు తెలియజేశారు. ఈ నేపథ్యంలో, కుటుంబ ఆస్తిని కుమారుడి పేరిట రాయించారని, కొంతకాలం పాటు కొడుకు,కోడలు ఇద్దరూ తగిన రీతిలో సంరక్షించినప్పటికీ, ఇటీవలి కాలంలో ఆస్తి విషయంలో తగాదాలు మొదలై,వారిని ఇంటి నుంచి వెళ్లిపోవాలని మానసికంగా వేధిస్తున్నారని వృద్ధ దంపతులు విన్నవించారు.ఈ ఫిర్యాదు ఆధారంగా, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గణపవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ మణి కుమార్, సిబ్బంది వేగంగా స్పందించి, సంబంధిత కుటుంబ సభ్యులను పిలిపించి,పరస్పర రాజీకి కృషి చేసి సమస్యను శాంతియుతంగా పరిష్కరించారు. బుధవారం వృద్ధ దంపతులు ఎస్పీ కార్యాలయానికి వచ్చి,తమకు జరిగిన అన్యాయాన్ని విచక్షణతో పరిష్కరించి, తాము సురక్షితంగా జీవించేందుకు పోలీస్ శాఖ మార్గనిర్దేశం చేసినందుకు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఏలూరు పార్లమెంట్ అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులివ్వండి

**మొదటిపేజి తరువాయి**

విడుదల చేయాలని ఎంపీ విన్నవించారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో చేపట్టాల్సిన ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలను చర్చించారు. ఆయన నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల తరఫున నిధుల మంజూరుకు సంబంధించి అంచనాల నివేదికలను జిల్లా కలెక్టర్ ద్వారా రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు ఎంపీ స్పష్టం చేశారు. త్వరలో జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా సంబంధిత అధికారులను కలిసి విధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

## అమరావతి నిర్మాణానికి రూ.116లు విరాళంగా ఇవ్వండి

**మొదటిపేజి తరువాయి**

రాష్ట్ర యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మన రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత అందరిపైనే ఉందన్నారు. ఇందుకోసం చేయి చేయి కలుపుదాం స్వర్ణాంధ్రను సాధిద్దాం అనే నినాదంతో అమరావతి నిర్మాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు 116 రూపాయలు విరాళాన్ని సిఆర్డిఏ ఖాతాలో జమ చేస్తారని ఆశిస్తున్నామన్నారు. అంతేకాకుండా యువత ప్రజలు తమ ఆర్థిక స్తోమతను బట్టి విరాళాలు అందించి ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంలో పాలు పంచుకోవాల్సిందిగా అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి విజ్ఞప్తి చేస్తున్నారు. కమిషనర్ ఏపీ సిఆర్‌డిఏ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లబ్బీపేట విజయవాడ, ఎకౌంట్ నెంబర్ 034310100118883 నెంబర్ కు లేదా చెక్కులను కమిషనర్ ఏపీ సి ఆర్ డి ఏ విజయవాడ పేరు మీద పంపించవచ్చునని తెలిపారు.

## సమ్మె ర్యాలీలో ఏఐటీయూసీ వినూత్న నిరసన




**ఏలూరు,మేజర్‌న్యూస్** : కార్మిక సంఘాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా ఏలూరులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ బహిరంగ సభ జరిగింది. ఈ సభకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే సిఐటియు జిల్లా కార్యదర్శి డి ప్రసాద్ ఐ ఎఫ్‌టియు జిల్లా నాయకులు బద్ద వెంకటరావులు అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర్రావు సిఐటియు రాష్ట్ర నాయకులు వి ఉమామహేశ్వరరావు ఐఎఫ్టియు జిల్లా అధికార ప్రతినిధి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమ్మె జరుగుతుందని తెలిపారు. కార్మికుల మెడకు ఉరితాలుగా మారినటువంటి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలో ఏఐటియుసి జిల్లా నాయకులు పి కిషోర్ సిఐటియు నగర అధ్యక్షులు ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు తదితర సంఘాల ఉద్యోగులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్మికుల సమ్మె ర్యాలీలో,ఏఐటీయూసీ కార్మికులు వినూత్న నిరసనను తెలియజేశారు.పెరిగిన గ్యాస్ ధరలకు నిదర్శనంగా ఏఐటి యుసి కార్యకర్త వరక శ్యామల గ్యాస్ బండ సిలిండర్ ఆకృతిని తన భుజంపై మోస్తూ ర్యాలీలో ముందు బాగాన నడిచారు.బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లు కార్మికులకు ఉరితాళ్ళులాగా మారాయని తెలియజేస్తూ హమాలీ కార్మికులు మెడకు ఉరితాడు బిగించుకుని వినూత్నంగా నిరసనను తెలియజేశారు.ఈ వినూత్న ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకర్షించాయి.

## అనారోగ్య కారణాలతో వృద్ధురాలు ఆత్మహత్య

**దెందులూరు,మేజర్‌న్యూస్** : అనారోగ్య కారణాలతో మనస్థాపం చెందిన వృద్ధురాలు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. దెందులూరు మండలం మలకచర్ల గ్రామానికి చెందిన పెయ్యాల సీతమ్మ (60) భర్త చనిపోవడంతో పిల్లలతో కలిసి జీవిస్తుంది. గత కొంతకాలంగా అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఉంది. మంగళవారం రాత్రి పురుగుల మందు త్రాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. దెందులూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు మేగా పేరెంట్స్ డే నిర్వహణకు సర్వ సన్నద్ధం

**మొదటిపేజి తరువాయి**

నిర్వహించాలన్నారు.జిల్లావ్యాప్తంగా ఉన్న 1810 ప్రభుత్వ, ప్రైవేటు 558 పాఠశాలలు, 140 జూనియర్ కళాశాలలో మెగా పిటిఎంకు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనేలాప్రైవేట్ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహణపై మార్గదర్శకాలను కలెక్టర్ దిశా, నిర్దేశం చేశారు. అతిథుల ఆహ్వానం,నమోదు, మొక్కలు పంపిణీ,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు క్రమ పద్ధతిలో అమలు చేయాలన్నారు. మధ్యాహ్నం భోజనం అందరికి అందేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎస్.ఆర్.వి.కె.ఎం.కిట్స్ అందరికి అందేటట్లు,యూనిఫామ్స్ అందరూ వేసు కునేటట్లు, తల్లికి వందనంరాని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతిపాఠశాల, కళాశాల విద్యార్థు లందరికి హెల్త్ చెక్‌అప్స్ పూర్తిచేసి ప్రతి విద్యార్థికి హెచ్ పిసి కార్డ్స్ పూర్తి వివరాలతో అందేటట్లు చూడాలన్నారు. విద్యార్థులంతా స్కూల్‌యూనిఫామ్‌తో హాజరయ్యేలా చూడాల న్నారు. విద్యార్థుల తల్లిపేరుతో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు. ముందస్తుగా వక్తృత్వ, వ్యాసరచన,చిత్రలేఖన పోటీలు నిర్వహించాలన్నారు. సమావేశం లో తల్లిదండ్రులకు లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్ వంటి పోటీలు నిర్వహించాలన్నారు. తల్లికి వందనం లబ్దిదారులు తమ అభిప్రాయాలు తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో ఆర్ఐఓ యోహాన్,డిఇఓ ఎం. వెంకట లక్ష్మమ్మ, సమగ్ర శిక్షా ఎపిసి పంకజ్ కుమార్,జిల్లాలోని పలు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## జనసేనలోకి నలుగురు ఉమ్మడి ప.గో.జిల్లా వైసీపీ జెడ్పీటీసీలు

**మొదటిపేజి తరువాయి**

సభ్యులు పొల్నాటి శ్రీనివాసరావు,(బాబ్జి) తాడేపల్లిగూడెం జెడ్పీటీసీ సభ్యులు ముత్యాల ఆంజనేయులు, అత్తిల జెడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి, పెరవలి జెడ్పీటీసీసభ్యురాలు కొమ్మిశెట్టి రజని పార్టీలో చేరారు. తాడేపల్లిగూడెం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ఆధ్వర్యంలో వీరంతా జనసేనలో చేరారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంలో పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తమను అమితంగా ఆకట్టుకున్నాయని జడ్పీటిసిలు వెల్లడించారు. కాగా నలుగురు వైసీపీ జడ్పీటీసీలు జనసేనలో చేరిన అంశం ఇటు ఉమ్మడి జిల్లాలోనూ, రాష్ట్రంలోనూ తీవ్ర సంచలనం కలిగించింది. రాజకీయ వర్గాల్లో ఇది చర్చనీయాంశంగా మారింది.

## మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కేంద్ర మంత్రి వర్మ

**మొదటిపేజి తరువాయి**

ప్రశాంత రెడ్డిపై వ్యాఖ్యలు చేసిన ప్రసన్నకుమార్ రెడ్డి పై జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రసన్న కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని ఇదే విషయంపై చంద్రబాబు, హోం మంత్రి అనితతో కూడా తాను మాట్లాడతాను అని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ అన్నారు.

నువ్వు ఏ తల్లి గర్భం నుండి వచ్చావో ప్రజలకు చెప్పాలి అని ఎన్ని పార్టీలు మారావో ప్రజలందరికీ తెలుసు అని ప్రసన్న కుమార్ రెడ్డినీ ఉద్దేశించి అన్నారు.ప్రసన్న కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అవినీతిని బయట పెడితే మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళపై అనుచిత వ్యాఖ్యలు కు బహిరంగ క్షమాపణ లు చెప్పాలి అని ఇటువంటి వ్యక్తులు జైలు లోనే ఉండాలి. వైసిపి కార్యకర్తలు సమావేశంలో ఒక మహిళపై అనుచితంగా మాట్లాడటం ఆ సమావేశంలో చప్పట్లు కొట్టిన వైసిపి శ్రేణులు స్పందన సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉందని శ్రీనివాస వర్మ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మాజీ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట గంగరాజు, భీమవరం ఈస్ట్ మండల అధ్యక్షులు అడపాల శివ తదితరులు పాల్గొన్నారు.

# ఏకముక్తకంఠంతో కార్మికులంతా ముందుకు రావాలి




**పాలకోడేరు,మేజర్‌న్యూస్:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకి వ్యతిరేకంగా ఐక్యంగా ఏకముక్తకంఠంతో కార్మికులంతా ముందుకు రావాలని పోరాటం చేయాలని కార్మిక వర్గానికి సిఐటియు జిల్లా కార్యదర్శి డి కళ్యాణి పిలుపునిచ్చారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా 11 జాతీయ కార్మిక సంఘాలు సమ్మెకు పిలిపిచ్చాయి బుధవారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక పాలకోడేరు సెంటర్లో సిఐటియు మండల కన్వీనర్ ఎస్ లారెన్స్ కుమారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది ఈ బహిరంగ సభలో పాల్గొన్న సిఐటియు నాయకులు డి.కళ్యాణి మాట్లాడుతూమోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో ఒక్క పరిశ్రమ స్థాపించలేదని ఉన్న పరిశ్రమలు మూత వేసి నిరుద్యోగం పెంచిందన్నారు కార్పొరేట్ల బ్యాంకు రుణాలు మాఫీ చేసి పేద మధ్యతరగతి వర్గాలపై జిఎస్టి పేరుతో లక్షల కోట్ల రూపాయలు పన్నులు భారం పెంచారని అన్నారు చివరకు నిత్యవసర వస్తువులు పైన కూడా జిఎస్టి పన్నులు వేసి పేదల పొట్ట కొట్టారని విమర్శించారు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు కార్పొరేట్ల కోసం నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం అన్యాయం అన్నారు వెంటనే లేబర్ కోట్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తూ చట్టాలు మారుస్తుంటే రాష్ట్రంలో కూటమి పార్టీలు ప్రతిపక్ష వైసిపి మోడీకి మద్దతు పలకడం దారుణం అన్నారు పోరాడి సాధించిన ఎనిమిది గంటలు పని లేకుండా చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు పోరాటాల ద్వారా తిప్పుకొట్టాలన్నారు అసంఘటితరంగా కార్మికులకు కనీస వేతనాలు పి ఎఫ్ ఎస్ అమలు కావడం లేదని తెలిపారు ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ చట్టాలు అమలు చేయకపోవడం దారుణం అన్నారు ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న అంగన్వాడి ఆశ మిడ్ డే మీల్ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు పెరుగుతున్న ధరలు చాలీసాలను జీతాలతో ఎలా బ్రతకాలని ప్రశ్నించారు కార్మిక వర్గం కార్మిక చట్టాల అమలు కొరకు మరో స్వతంత్ర పోరాటం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అసిరియ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద మధ్యతరగతి కార్మిక కుటుంబాలకు తీవ్ర అన్యాయం చేస్తుందని నష్టాలు తెచ్చిపెడుతుందని అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈసభలో రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గోపాల రాజు, అంగన్వాడీ యూనియన్ సిహెచ్ విమల ఆశ యూనియన్ డి.శాలిని, మధ్యాహ్న భోజనం డి. మరియమ్మ, పంచాయతీ వర్కర్ స్ కృష్ణంరాజు తదితరులు మాట్లాడారు అనంతరం రావి చెట్టు సెంటర్ వరకు భారీ ప్రదర్శన మానవహారం నిర్వహించారు

# 20న జిల్లాస్థాయి యోగాసన పోటీలు



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వ క్రీడల మంత్రిత్వశాఖ ద్వారా గుర్తింపు పొందిన యోగాసన భారత్ వారి సహకారంతో యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వులనుసరించి యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధులు గౌరవఅధ్యక్షులు కరిబండి రామకృష్ణ, అధ్యక్షులు విజయమూరి మాధవరావు ఉపాధ్యక్షులు కట్టుంగ రామచక్రధర్ రావు సహకార్యదర్శి చిక్కాల అంబిక, కోశాధికారి ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు కార్యవర్గ సభ్యులు కారుమూరి పార్వతి కుమారి, తోట అరుణ కుమారి దత్తాత్రేయ శర్మ, అపర్ణ ప్రసాద్ బాకా వెంకటేశ్వరరావు అల్లు రామకృష్ణ, కుంట్ల రామ్మోహనరావు, అల్లు సుభాషిని నేడు జరిగిన సమావేశంలో ఈనెల 20వ తేదీ ఆదివారం నాడు జిల్లా యోగాసనా పోటీలు భీమవరం బైపాస్ రోడ్డు భాష్యం స్కూల్ నందు జరపటానికి నిర్ణయించడం జరిగింది. ఈ పోటీలు ఆరు విభాగాలలో నిర్వహించబడినని నిర్వాహకులు తెలియజేశారు. 10 సంవత్సరాల నుండి14 వరకు, 14 నుండి 18 వరకు, 18 నుండి 28 వరకు, 28 నుండి 35 వరకు, 35 నుండి 45 వరకు, 45 నుండి 55 వరకు, ఈ ఆరు విభాగాల్లో బాలురు బాలికలు పాల్గొనవచ్చునని తెలియజేశారు. వరల్డ్ యోగాసన, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ వారిచ్చిన సిలబస్ ప్రకారం ట్రెడిషనల్ యోగ రిథమిక్ యోగ ఆర్టిస్టిక్ యోగ ఈ విధంగా 12 రకాల కాంపిటీషన్స్ జరుగును. ఈ పోటీలలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడును. ఈ అసోసియేషన్ లో పై స్థాయిల్లో గెలుపొందిన వారికి కళాశాలలో ఉద్యోగాల్లో రిజర్వేషన్ సౌకర్యం కలదు కనుక పశ్చిమ గోదావరి జిల్లాలోని 10 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలు వరకు యోగ సాధన చేస్తున్న అందరూ తప్పనిసరిగా పాల్గొనవలసింది అని యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ పశ్చిమగోదావరి జిల్లాఅధ్యక్షులు విజయమూరి మాధవరావు (8309925889) కోరారు

# ఎఎస్ఆర్ హోమియోపతి వైద్యాలయంలో స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభం



తాడేపల్లిగూడెం, జూలై 1, 2025 – ఎఎస్ఆర్ హోమియోపతి వైద్యకళాశాల,ఆసుపత్రిలో స్పెషాలిటీ వైద్య సేవలను వైద్య కళాశాల ప్రిన్సిపాల్,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద కుమార్ పింగళి ప్రారంభించారు.ఈ సందర్భముగా డాక్టర్ ఆనంద కుమార్ పింగళి మాట్లాడుతూ: హోమియోపతి వైద్యం ద్వారా అనేక రకాల రుగ్మతులకు వైద్యం అందించవచ్చని,ఆవిషయాన్ని ప్రజలలోకి తీసుకొని వెళ్లే ప్రయత్నమే ఈ స్పెషాలిటీ వైద్య సేవలను ప్రారంభించడం జరిగిందన్నారు. పీసీఓడీ, థైరాయిడ్, మధుమేహము, కాన్సర్, సంతాన సాఫల్యము, చెవి, గొంతు, ముక్కు విభాగము అటిజం,ఏడిహెచ్‌డి, ప్రవర్తన సమస్యలు, ఎండోక్రైనాలజీ, రుమాటాలజి వంటి స్పెషాలిటీ విభాగాలలో వైద్య సేవలు అందిస్తామని అన్నారు.ఈ స్పెషాలిటీ విభాగములులోని రోగులను క్షుణ్ణముగా పరీక్షించి, క్లిష్టమైన,కష్టమైన రోగులను వైద్యుల బృందంతో సంప్రదించి మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.50 పడకల అనుబంధ ఆసుపత్రిలో అవసరమైన రోగులను అడ్మిట్ చేసుకొని వైద్య సేవలు అందిస్తామని అన్నారు.వైద్య సేవలతోపాటు, ఈ స్పెషాలిటీ విభాగాలలో పరిశోధనలు నిర్వహిస్తామని అన్నారు.న్యూ ఢిల్లీలో కేంద్ర హోమియోపతి పరిశోధనా సంస్థ వారిచే ఆమోదం పొందిన ఏడు వ్యవసాయ సంబంధిత స్వల్పకాలిక పరిశోధనా ప్రాజెక్ట్ లను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కడలి శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి సురేంద్ర,ప్రొఫెసర్ డాక్టర్ ఆనందరావు,ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో మహిళ దారుణ హత్య



**కలిదిండి / కైకలూరు,మేజర్‌న్యూస్ :** కలిదిండి మండలంలోని పోతుమర్రు పంచాయతీ పరిధిలో గల గొల్లగూడెంలో గ్రామంలో నంగేద్ద వరలక్ష్మి దేవి(38) అనే వివాహిత మహిళ దారుణ హత్యకు గురైంది. నిరుపేద కుటుంబానికి చెందిన వరలక్ష్మి దేవి భర్త ఆటో డ్రైవర్.వీరికి ఇద్దరు పిల్లలు. ఆటో తోలుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో వరలక్ష్మి ఇంటి దగ్గర భోజనం చేస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన ఎదురింటి వీరాంజనేయులు అనే వ్యక్తి కత్తితో ఆమెపై దాడి చేసి మెడపై నరకడంతో అక్కడికక్కడే మృతి చెందినది. దీంతో హంతకుడు సరాసరి కలిదిండి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి లొంగిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు.విషయం తెలుసుకున్న కలిదిండి పోలీసులు,డీఎస్పీ శ్రావణ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలను సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బలుసులమ్మ తల్లిని శాఖాంబరిగా ప్రజలు దర్శించుకోవాలి

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం గ్రామ దేవత బలుసులమ్మ అమ్మవారిని శుక్రవారం శాఖాంబరి అలంకరణలో ప్రజలు దర్శించుకొని అమ్మవారు ఆశీస్సులు తీసుకోవాలని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. కమిటీ మెంబర్లు తలపెట్టిన దైవ కార్యక్రమానికి పట్టణ ప్రజలు జాతరకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి ప్రతి ఒక్కరూ అమ్మవారి జాతర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. అదే రోజు జరిగే భారీ అన్న సమారాధనలో భక్తులందరూ అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించి జాతరను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అమ్మవారి కార్యక్రమాల పాంప్లెట్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శీరంగం అంజి, నీలం సురేష్, దాట్ల జగన్నాధరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** నాలుగు లేబరకోడ్సకు వ్యతిరేకంగా పెనుమంట్ర మండలం. సి.ఐ.టీ.యి. ఆధ్వర్యంలో బ్రాహ్మణ చెరువు నుండి రాలిగా బయలుదేరి పెనుమంట్ర హై స్కూల్ సెంటర్ వరకు కొనసాగింది సమ్మె చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల హరే రామ్.కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే సుబ్బరాజు సిఐటియు మండల కార్యదర్శి కోడి శ్రీనివాస ప్రసాద్ పెనుమంట్ర మండల కమిటీ సభ్యులు ఎన్ చిత్రంజ్. మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ కార్మికులు నూక రత్నం కట్టా శ్రీ లక్ష్మి.బొంతు పార్వతి.ఎన్.నాగరాజు పి.జగదీష్ అంగన్వాడీ కార్మికులు సరస్వతి,ఎన్.నాగమణి, సాయి మహాలక్ష్మి, ఆశా కార్మికులు. పార్వతి, సంతోషి. తులసిదుర్గ,డ్వాక్రా విఓ కార్మికులు.రమ్య,భాగ్యలక్ష్మి. రైస్ మిల్లు కార్మికులు.మాదాసు లక్ష్మణరావు, వి.భాస్కర్‌రావు సివిల్ సప్లై కార్మికులు. గంటి ఆంజనేయులు.కే. శ్రీరామచంద్ర. హెచ్.పి గ్యాస్ కార్మికులు. వెంకటేశ్వరరావు.బి.రమేష్.రాజు.తదితర కార్మికులు పాల్గొన్నారు.

# రెండో రోజు టి.నర్సాపురం మండల టిడిపి గ్రామ కమిటీలకు ఎన్నికలు

**పార్టీ పరిశీలకులు గుత్తా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహణ**



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** టి.నర్సాపురం మండల గ్రామ కమిటీల సంస్థాగత ఎన్నికల నిమిత్తం తెలుగుదేశం పార్టీ పరిశీలకులుగా ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావుని నియమించడం జరిగింది. ఆయన ఆధ్వర్యంలో బుధవారం, బంధం చర్ల, జగ్గవరం,తెల్లం గ్రామాల్లో గ్రామ పార్టీ, ఎన్నికలు నిర్వహించినట్లు స్థానిక నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా టి.నర్సాపురం మండల తెలుగుదేశం పార్టీ పరిశీలికులు మాట్లాడుతూ తెల్లం గ్రామ పార్టీ అధ్యక్షులుగా గంధ్ర కృపాకర్ రెడ్డి,కార్యదర్శి బొంతు మోహన్ కృష్ణ, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వివరించారు.తెల్లం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వీరారెడ్డి బండి శ్రీను,పాల్గొన్నా రు.బంధంచర్ల గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా 13 మంది పేర్లు,జగ్గవరం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులుగా రెండు పేర్లు వచ్చాయని,ఆ రెండు గ్రామాలకు సంబంధించి అధ్యక్షుల పేర్లను కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపిస్తున్నట్లు, అక్కడ నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే ఐవి ఆర్ఎస్ విధానంతో అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని వివరించారు.జగ్గవరం గ్రామంలో జయ్యావరపు శ్రీరామమూర్తి,వెలిది నాగబాబు, వెలిది గంగాధర్ రావు, లింగారెడ్డి శ్రీనివాస్, జయ్యావరపు వెంకటేశ్వరరావు, బంధం చర్ల గ్రామంలో నాయుడు రామకృష్ణ గౌడ్ తోపాటు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.
౦10 తేదీ ఎన్నికలు 11కి మార్పు.. 10వ తేదీ నిర్వహించాల్సిన గ్రామ పార్టీ ఎన్నికలను 11వ తేదీకి మార్చినట్లు తెలిపారు.పదో తేదీ పేరెంట్స్ మీటింగ్ సందర్భంగా గ్రామ కమిటీ ఎన్నికలు 11వ తేదీ శుక్రవారం వెంకటేశ్వరరావు నేతృత్వంలో టీ.నర్సాపురం మండలంలో మధ్యాహ్నం రెండు గంటలకు ఏపీగుంట, సాయంత్రం4గంటలకు అల్లం చర్ల గ్రామ కమిటీలకు ఎన్నికలు జరుగుతాయని టిడిపి మండల పరిశీలికలు గుత్త వెంకటేశ్వరరావు తెలిపారు.

# కార్మిక సంఘాలు సమ్మె విజయవంతం




**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక,ఉద్యోగ వ్యతిరేక చర్యలకు నిరసనగా దేశవ్యాప్తంగా సమ్మెలోభాగంగా పాలకొల్లులో సిఐటియు ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొన్నాయి. సమ్మెలో భాగంగా పాలకొల్లు తహశీల్దార్ కార్యాలయం వద్ద కార్మికులు, ఉద్యోగులు సమ్మె కు మద్దతుగా నినాదాలు చేశారు. మోడీ అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ రాయ్, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్, మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎకెవి రామభద్రం కార్యక్రమంకు సారధ్యం వహించారు. రాయ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 19 దేశ వ్యాప్త జాతీయ సమ్మె లు జరిగితే అత్యధికంగా 20 కోట్ల మంది ఈరోజు సమ్మెలో పాల్గొన్నారని చెప్పారు.సమ్మెలో సిఐటియు మండల, పట్టణ శాఖ,ఆశ వర్కర్స్ యూనియన్, అంగన్వాడీ మండల కార్యకర్తలు లక్ష్మి ఆధ్వర్యంలో పాల్గొన్నారు.
ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు జయప్రభ సారధ్యంలో పాల్గొన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి రామభద్రం, జిల్లా కార్యదర్శి పి క్రాంతి కుమార్ సారధ్యంలో యుటిఎఫ్ నేతలు సమ్మెలో పాల్గొన్నారు.యూనియన్ బ్యాంకు ఉద్యోగుల నేత మూర్తి సారధ్యంలో బ్యాంకు ఉద్యోగులు సమ్మె కు మద్దతు తెలిపి బ్యాంకు సమస్య లు వివరించారు. ఎల్ఐసి ఇన్సూరెన్స్ ఏజెంట్‌ల సంఘం తరపున తొట్టెంపూడి కోటేశ్వరరావు సమస్యలు వివరించారు.ఇంకా యాళ్ళవానిగరువు గోడౌన్ సంఘ నేతలు తమ సమస్యల గురించి వివరించారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా పట్టణంలోని మెయిన్ మార్కెట్ ద్వారా గాంధీ బొమ్మ సెంటర్ వరకు కార్మికులు నినాదాలు చేస్తూ సాగారు.ఇంకా ర్యాలీలో సిఐటియు నేతలు పెచ్చెట్టి సత్యనారాయణ,యర్రా అజయ్,చల్లా సోమేశ్వరరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ద్వారా దేశభక్తి, క్రమశిక్షణ

## - 77వ ఆవిర్భావ దినోత్సవంలో మొక్కలు నాటిన కేంద్ర మంత్రి వర్మ





**భీమవరం,మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమవరంలోని ఏ.ఆర్.కె.ఆర్ పాఠశాల ఆవరణలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ,ఏబీవీపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి సుమన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, విచ్చేసిన విద్యార్థులందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 'జ్ఞానం, శీలం ,ఏకత' అనే లక్ష్యంతో గత 77 సంవత్సరాలుగా విద్యార్థి పరిషత్ విద్యార్థి రంగంలో చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మొక్కలు నాటి, "పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు' అనే నినాదాన్ని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల విద్యార్థుల నుండి యూనివర్సిటీ స్థాయి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతోపాటు దేశభక్తి, క్రమశిక్షణ ఏబీవీపీ ద్వారా నేర్పించడం జరుగుతుందన్నారు.ఏబీవీపీలో పనిచేసిన పలువురు కేంద్ర మంత్రులుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ,బిజెపి భీమవరం నియోజవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర,టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం రాజు,ఏబీవీపీ భీమవరం విభాగ్ కన్వీనర్ డిన్ను చందు, జిల్లా కన్వీనర్ రాయి వెంకట్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ ,విద్యార్థులలో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## గ్రీన్ ఇండియా మిషన్‌పై శ్రీ చైతన్య విద్యార్థులు ర్యాలీ




**కైకలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక కైకలూరు పట్టణం ఆటపాకలో ఉన్నటువంటి శ్రీ చైతన్య స్కూల్లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కు సంబంధించి ప్ల కార్డులు నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని మొక్కల ఆవశ్యకతను, వాతావరణ సమతుల్యతను గురించిన నినాదంతో ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ డి.సురేంద్ర ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఏజిఎం ఎస్ పార్థసారథి, ఏలూరు రీజనల్ ఇంచార్జ్ సిహెచ్ ఉదయ భాస్కర్, జోనల్ అకాడమిక్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, ప్రీ ప్రైమరీ జోనల్ ఇంచార్జ్ షమీ, ఏవో పి దానయ్య, పాఠశాల డీన్ పీ నరేష్ కుమార్, పాఠశాల సి ఇంచార్జ్ జిఎస్ బాబు, పాఠశాల ప్రైమ్రీ ఇన్చార్జ్ కేస్వర్ణలత,విద్యార్థులుఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ ఇల్లు దగ్ధం : సుమారు 3 లక్షల ఆస్తినష్టం



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** అగ్నిప్రమాదంలో ఓ ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది.మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ పద్దం సౌందర్య మేరీ తాటాకుఇల్లుఅగ్నిప్రమాదంలో కాలిపోయింది. దీంతో సుమారు 3 లక్షల ఆస్తినష్టం వాటిల్లింది.గ్యాస్ పొయ్యి అగ్గిపుల్లతో వెలిగించిన మేరి గ్యాస్ మంట అంటుకోలేదను కొని గ్రామంలో గల కిరాణా దుకాణంకు వెళ్లింది.ఆమె తిరిగి ఇంటికి చేరుకునేలోగా ఇంటి మొత్తం మంటలు వ్యాపించడంతో పూర్తిగా వస్తు,సామాగ్రి సహా ఇల్లు కాలిపోయి కట్టుబట్టలతో ఆమె కుటుంబం మిగిలింది. గ్రామస్తులు అప్రమత్తమై మంటలను ఆర్పి వేశారు.సంఘటన స్థలికి పోలీస్,రెవెన్యూ అధికారులు చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.ఆశా వర్కర్లు కలిసి అగ్ని బాధితులకు 1 వెయ్యి రూపాయల నగదు,బియ్యం ,బట్టలు సహాయం చేశారు.

## విలేఖరినంటూ బెదిరిస్తున్నరని తాసిల్దార్‌కు ఫిర్యాదు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ఒక వ్యక్తి విలేఖరి అంటూ పాలకొల్లు రూరల్ మహిళ విఆర్ఓను బెదిరిస్తూ లేఅవుట్లుపై వివరణ ఇవ్వాలని పదే పదే ఫోన్ చేసి వేధిస్తున్నారంటూ వీఆర్వో తాసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు,తాసిల్దార్ కార్యాలయం నందు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఆ విలేఖరి తన కార్యాలయానికి వచ్చి తాసిల్దార్ పై అనుచితంగా మాట్లాడుతూ లేనిపోని కథనాలు రాస్తున్నారని, తాసిల్దార్ దుర్గా కిషోర్ చెప్పారు, లేఅవుట్లు పంచాయతీ పరిధిలోకి వస్తాయని పంచాయతీ కార్యదర్శులను అడగాలని సదరు వ్యక్తికి చెప్పినట్లు ఆయన తెలిపారు, ఈ విషయంపై బుధవారం విఆర్వోలు సంఘం అధ్యక్షుడు ఎం, నరసింహారావు మాట్లాడుతూ పాత లేఅవుట్కు ఇప్పుడు వివరణ ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని,తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని అన్నారు,
తాసిల్దార్ మాట్లాడుతూ తమపై తప్పుడు వ్రాతలు రాస్తున్నారని ఇతర ప్రాంతాల నుండి పాలకొల్లుకు వచ్చి బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నారని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు, వీఆర్వో లక్ష్మి మాట్లాడుతూ ట్రూ కాలర్ ఐడీలో కాకర ప్రసాదని పేరు వస్తుందని తెలిపారు.

# మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్‌కు సర్వం సిద్ధం




## - పాలకోడేరు మండలం వేంద్ర జడ్పీ హై స్కూల్లో జిల్లాస్థాయి కార్యక్రమం

**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు మొత్తం 1,960 పాఠశాలలు, 121 జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ నిర్వహణకు ఏర్పాట్లులిఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1వరకు కార్యక్రమం నిర్వహణ..అధికారులను ఎప్పటికప్పుడు సన్నద్ధం చేస్తూ ఆదేశాలనుఇస్తున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నా మెగా పేరెంట్ టీచర్స్ మీట్ రోజు రానే వచ్చింది. 10న గురువారం మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ కార్యక్రమ నిర్వహణకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు రంగు రంగుల కాగిత తోరణాలు,మామిడి ఆకుల తోరణాలు, అరటి మొక్కలతో అలంకరణ నూతన శోభను సంతరించుకున్నాయి. అన్ని పాఠశాలలు, కళాశాలలో పండుగ వాతావరణం ఉట్టిపడుతుంది. ఇప్పటికే ఆయా పాఠశాలలపరిధిలో తల్లిదండ్రులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రముఖులకు,పూర్వపు విద్యార్థులకు పాఠశాలల యాజమాన్యాల ద్వారా ఆహ్వానలను పంపడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులు కొత్త యూనిఫామ్ ధరించితల్లిదండ్రులతో ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు సంసిద్ధులవుతున్నారు. దూర ప్రాంతాలలో ఉంటున్న తల్లిదండ్రులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేందుకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ను ఇంటికి రప్పిస్తున్నారు. అమ్మ పేరుతో ప్రతి విద్యార్థి చేత ఒక మొక్కను నాటించే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉద్యాన శాఖ ద్వారా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# సంక్షేమ సమీకృత బాలుర వసతి గృహాన్ని సందర్శించిన న్యాయ సేవాధికారి




**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ అమీనా పేట ఏటిగట్టున ఉన్న సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహంలో బాలలకు అందిస్తున్న సౌకర్యాలుపై అనగా పరిశుభ్రత, మంచినీరు, వైద్య సదుపాయాలు, ఆహార పదార్థాల నాణ్యత ,రక్షణ వసతుల పైన పరిశీలించాల్సిన ఉందని అందులో భాగంగా బుధవారం వసతి గృహాన్ని సందర్శించడం జరిగిందని వసతి గృహం నందు కిటికీలకు దోమల మెష్ లేకపోవడం వల్ల దోమల బెడద ఉంటుందని విద్యార్థులు తెలియచేశారని, ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కృషి చేస్తామని, వసతి గృహాన్ని కి రానటువంటి విద్యార్థుల వివరాలు సేకరించి, బడికి రాని పిల్లని గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి, తిరిగి పాఠశాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని, కోరారు. అలాగే సంబంధిత అధికారులతో పాటు విద్యార్థులు కూడా పై విషయాల నందు అవగాహన కలిగి ఉండాలని సూచించడం జరిగిందని, అధికారులు విద్యార్థుల రక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళలో విష జంతువులు వచ్చే అవకాశం ఉంది కావున తగిన చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిందని తెలియజేశారు.

# జిల్లాలో రీసర్వే పనులు వేగవంతం చేయాలి

## - అర్హులైన ప్రతీ కౌలు రైతుకు సిసిఆర్‌సి కార్డులు అందించాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో రీసర్వే పనులను వేగవంతం చేయాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం రీ సర్వే, కౌలురైతులకు సిసిఆర్సీ కార్డులు జారీ, పేదలకు ఇళ్ల స్థలాలు, పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం, తదితర రెవిన్యూ అంశాల లక్ష్యాల సాధనపై డివిజన్, మండల స్థాయి రెవిన్యూ అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన గ్రామాలలో రెండవ దశలో రీసర్వే చేపట్టిన గ్రామాలలో భూముల రీసర్వే పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. గ్రామ, మండల, రాష్ట్ర సరిహద్దుల సర్వే పనులను ప్రత్యేక శ్రద్ధతో పూర్తిచేయాలన్నారు. 22 ఏ కింద అందిన దరఖాస్తులను నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని, నిబంధనల మేరకు లేని దరఖాస్తులను అందుకుగల కారణాలను ధరఖాస్తుదారునికి తెలియజేస్తూ తిప్పి పంపాలన్నారు.

అర్హులైన ప్రతీ కౌలురైతుకు సిసిఆర్ సి కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, భూ యాజమాన్య హక్కులకు ఎటువంటి భంగం కలగదని భూయజమానులనులకు తెలియజేయాలన్నారు.రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి అర్హులైన ఏఒక్క కౌలురైతుకు అన్యాయం జరగకుండా సిసిఆర్సి కార్డులు జారీ చేయాలన్నారు.ఈ సందర్భంగా గతనెలలో రెవిన్యూ అంశాలలో లక్ష్యాలను సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన జంగారెడ్డిగూడెం తహసీల్దార్ స్లీవ్ జోజిని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓ విశ్వేశ్వరరావులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్ ,రమణ,ఎస్డిసి భాస్కర్, వ్యవసాయశాఖాధికారి హబీబ్ భాషా, సర్వే శాఖ ఏడి అన్సారీ,కలెక్టరేట్ పరిపాలనాధికారి నాంచారయ్య, వివిధ విభాగాల సూపెరింటెండెంట్లు చల్లన్న దొర , విజయ్ కుమార్ రాజు, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశానికి దాతల వితరణ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలో గల జీవీఎస్‌వీఆర్ యం మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాలకు ఈ నెల 10న జరుగు మెగా టీచర్స్ పేరెంట్స్ ఆత్మీయ సమావేశానికి లావణ్య హాస్పిటల్ అధినేత డాక్టర్ స్వరూప్ విద్యార్థుల తల్లిదండ్రుల బహుమతులు నిమిత్తం 5వేలు బహుకరించారు. అదేవిధంగా దాసిరెడ్డి శ్రీనివాస్.(శ్రీకాకుళపు కామేశ్వరరావు. మజ్జి శంకరం మెగా పిటిఎం 2.0 కొరకు బహుకరించారు.ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు ఎస్ఎంసి చైర్మన్ కరణం పాపారావు. ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి. పేరెంట్స్. టీచర్స్ తదితరులు అభినందించారు.

## ఘనంగా రెవ.ఫాదర్ ఈ జీవరత్నం పుట్టినరోజు వేడుకలు



**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని రాళ్లకుంట గ్రామంలో ఉన్నా ఫాతిమా పురి విచారణ గురువులు రెవ ఫాదర్ ఈ జీవరత్నం పుట్టినరోజు వేడుకలు బుధవారం దొరసానిపాడు గ్రామంలోని నిత్య సహాయ మాత దేవాలయం లో దివ్యబలి పూజను అర్పించటం జరిగింది.ఈ కార్యక్రమంలో గుడ్ న్యూస్ సిస్టర్స్,విచారణ లోని ఉపదేశు లు,సంఘ పెద్దలు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు రైతులు సద్వినియోగపరుచుకోవాలి

### - విప్ బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెడుతున్న ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకుని వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు. గేదెల పరిశోధన కేంద్రం, వెంకట రామన్నగూడెంలో జిల్లాపశుగ్రాస వారోత్సవాలు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ ఈతకోట భీమశంకర్ రావు పాల్గొన్నారు. ముందుగా మొక్కలు నాటి గోపూజ కార్యక్రమం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు అనేక పథకాలను రైతులకు అందిస్తుందని వారు ఈపథకాలను సద్వినియోగపరుచుకుని పదిమందికి ఉపాధి కల్పించాలని కోరారు. ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రవేశపెడుతున్న ప్రతి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రాయితీపై రైతులు నిర్మించుకున్న గోకులంషెడ్లు,పశువులగొట్టం, అదేవిధం గా 10 సెంట్లు నుండి 50 సెంట్లు వరకు స్థలం ఉన్న రైతులకు పశువులు మేపు కునేందుకై సబ్సిడీ రుణాలు అందించనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి,నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు ఈతకోట తాతాజీ,పాలూరి వెంకటేశ్వరరావు, పైబోయిన రఘు,అడ్డగర్ల సురేష్,అడబాల నారాయణ మూర్తి,రామిశెట్టి సురేష్, పైబోయిన వెంకట్రామయ్య,అడబాల మురళి, రామ్ లక్ష్మణ్ బ్రదర్స్, బైనపాలెపు ముఖేష్, అయినం బాలకృష్ణ నారగాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వారానికి మూడు సార్లు అరుణాచలం ఎక్స్ ప్రెస్





**– రైలు నడిచేందుకు కృషి : కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ**
**–నర్సాపురం నుండి భీమవరం వరకు**
**రైల్లో ప్రయాణించిన కేంద్ర మంత్రి,ఎమ్మెల్యే నాయకర్**

**భీమవరం,మేజర్‌న్యూస్ :**నర్సాపురం నుండితిరువణ్ణామలై (అరుణాచలం) స్పెషల్ వీక్లీ ఎక్స్ ప్రెస్ ను వారానికి మూడు సార్లు నడిచే విధంగా కృషి చేస్తామని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. నర్సాపురం నుండి తిరువణ్ణామలై కు స్పెషల్ వీక్లీ ఎక్స్ప్రెస్ రైలును బుధవారం నర్సాపురం లో ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ వరకు రైల్లో ప్రయాణించారు.రైల్లో అరుణాచలం వెళ్లే ప్రయాణికులతో కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడారు. నరసాపురం, పాలకొల్లు,వీరవాసరం,భీమవరం టౌన్ రైల్వే స్టేషన్లో పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కేంద్రమంత్రికి ఘనస్వాగతం పలికారు. రైలు భీమవరం చేరుకున్న సందర్భంగా పిఎసి ఛైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు కేంద్ర మంత్రికి స్వాగతంపలికి అరుణా చలానికి ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస వర్మ మీడియాతో మాట్లాడుతూ తిరువణ్ణామలై ప్రత్యేక రైలు ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అరుణాచలం,తిరుపతి వెళ్లే భక్తులకు ఉపయోగపడుతుందని, జీవితంలో ఒక్కసారైనా అరుణాచలం వెళ్లి గిరి ప్రదర్శన చేయాలని హిందూ భక్తులు కోరుకుంటారని అలాంటి వారికి ఈ రైలు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు అరుణాచలం వెళ్ళటానికి మన రాష్ట్రం నుండి డైరెక్ట్ గా రైలు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి రావడంతో తిరువణ్ణామలై కు నరసాపురం నుండి రైలు సౌకర్యం కల్పించాలని అనేకసార్లు రైల్వే ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేయగా వారు మొదట అంగీకరించలేదని ప్రయోగాత్మకంగా మూడు నెలలపాటు స్పెషల్ వీక్లీ ఎక్స్ప్రెస్‌గా నడపాలని తాను విజ్ఞప్తి చేయడంతో వారు అంగీకరించాలన్నారు. టికెట్లు బుకింగ్ ప్రారంభించిన పదినిమిషాలకే రిజర్వేషన్ టికెట్లు అన్ని అయిపోయాయని, ఊహించిన దాని కంటే ప్రయాణికులకు నుంచి ఈ రైలుకు మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ రైలు ఉభయగోదావరి జిల్లాలతో పాటుగా కోస్తా జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నర్సాపురం, కోనసీమ ప్రజల కోరిక నెరవేరుస్తూ నరసాపురం నుండి తిరువణ్ణామలై కు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మకు ఈ ప్రాంతవాసులు రుణపడి ఉంటారని, ప్రత్యేక రైలు రెగ్యులర్‌గా నడిచే విధంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కృషి చేయాలని పీఏసీ ఛైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, డిఆర్‌యుసి నెంబర్ జక్కంపూడి కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్‌వర్మ, బిజెపి నర్సాపురం పార్లమెంట్ కన్వీనర్ సుభాష్ రాజు,బిజెపి భీమవరం నియోజవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర,పెద్ద సంఖ్యలో ఎన్డీఏనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. బిజెపి, జనసేన టిడిపి నాయకులు, కార్యకర్తలు భీమవరం రైల్వే స్టేషన్ కు పెద్ద సంఖ్యలో చేరుకోవటంతో సందడి వాతావరణం నెలకొంది. ఛాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కేంద్ర మంత్రిని కలిసి ప్రత్యేక రైలు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# అంధునికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**పెంటపాడు,మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం బి.కొండేపాడు గ్రామంలో 50 సంవత్సరాల పైబడిన నాగోతు శ్రీనివాస్‌కు కళ్ళు కనిపించక పోవడం ఒక కారణం అయితే కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడం తో గ్రామస్తులు చిన్న ఆశ్రయం ఇవ్వగా ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టి కి ఆగ్రామానికి చెందిన జనసేన నాయకులు తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మంగళవారం రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి నాగోతి శ్రీనివాస్ కి అండగా ఉంటానని, దగ్గరలో ఉన్న వృద్ధాశ్రమానికి అప్పగించి బాగోగులు చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్లా బాబి, అంబటి రామచంద్ర రావు, ములగల శివ, ద్వారబంధం సురేష్, దేవరశెట్టి సత్యనారాయణ, పైబోయిన రఘు, మైలవరపు రాజేంద్రప్రసాద్,కిలపర్తి వెంకటేశ్వర రావు, దత్తు ప్రసాద్, వర్తనపల్లి కాశి, ఆకాశపు స్వామి, పాలూరి వెంకటేశ్వరరావు, పసలపూడి రాంబాబు, ముప్పిడి సరోజిని, గారపాటి ఉదయ భాస్కర్, మల్లికార్జున్, ఎమ్మార్వో, రాజరాజేశ్వరి, స్పెషలా ఆఫీసర్ ప్రభాకర్, డిప్యూటీ ఎమ్మార్వో సీతారత్నం కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలో సొంతింటి కలను సాకారం చేస్తాం

## శాసనసభ్యులు చిర్రి బాలరాజు వెల్లడి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** రానున్న రోజుల్లో ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నెరవేరుస్తామని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మహిళలకు హామీ ఇచ్చారు. బుధవారం మండలంలోని కామయ్యపాలెం గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ. 4.50 లక్షలతో సిసి రోడ్డు, గ్రామపంచాయతీ నిధులు ఐటిడిఏ నిధులు రూ. 3.90లక్షలతో ఊర చెరువు కళింగ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ తో కలసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. స్థానిక మహిళలు పక్కా గృహాలను డ్రైనేజీలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే బాలరాజును కోరారు. త్వరలో డ్రైనేజీ నిర్మాణాలతో పాటు స్వంతింటి కలను సహకారం చేస్తామని హామీ ఇచ్చారు. తొలిత గ్రామానికి విచ్చేసిన శాసనసభ్యులు బాలరాజుకి మహిళలు పూలు జల్లుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పసుపులేటి రాము, ఎంపీటీసీ నాలి శ్రీను, బండారు అనిల్, మాజీవైస్ ఎంపీపీ ఉండవల్లి అరుణ్ కుమార్, గుడెల్లి లక్ష్మీనారాయణ, సర్పంచ్ బోడిక భోగేశ్వరరావు, ఎంపిడిఓ నిఖిల్ మధు చరణ్, పద్దం వెంకటకృష్ణ, పలుశాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వూరు శాసనసభ్యురాలిపై వ్యాఖ్యలు దురదృష్టకరం



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** కొవ్వూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చాలా దుర దృష్టకరమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్‌అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డిపై వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ నల్లపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడిన విధానం మహిళా జాతిని కించపరిచే విధంగా ఉన్నాయని తెలిపారు . గత ఎన్నికలముందు వైసీపీ నాయకులు బరి తెగించి మాట్లాడిన తీరును ప్రజలు గమనించి బుద్ధి చెప్పిన వైసిపి నాయకులు ఇప్పటికీ మార్పు రాలేదని తెలిపారు. వైసిపి పార్టీకి గాని వైసీపీ నాయకులకు గాని మహిళలంటే చిన్న చూపని అందువల్లనే తరచుగా ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు, మోకా రాంబాబు,తిరుమల శెట్టి ఈశ్వర పరశు రాముడు,తిరుమని నాగరాజు,దున్నా సత్యనారాయణ,మందపాటి పెంటయ్య పొన్నాల వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

# 13 మంది కోడి పందెం రాయుళ్ల అరెస్టు



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం రూరల్ మండలం బంగారుగూడెంలో 13 మంది కోడిపందాల రాయుళ్లను తాడేపల్లిగూడెం రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బంగారుగూడెంలో కోడిపందాలు వేస్తున్న 13 మందిని తాడేపల్లి గూడెం రూరల్ ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకున్నారు. వారి నుంచి 30,700 రూపాయలు నగదు, మూడు కోళ్లు, ఎనిమిది మోటార్ సైకిల్ ను ఐదు కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ప్రసాదు తెలిపారు. ఎక్కడైనా పేకాట కోడిపందాలు లాంటి సంఘ వ్యతిరేక ఆటలు ఆడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడిలో ఎస్సై తో పాటు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కదం తొక్కిన అంగన్వాడీలు,ఆశాలు



**యలమంచిలి,మేజర్ న్యూస్ :** వామపక్షాలు వివిధ ప్రజాసంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగామండల కేంద్రమైనయలమంచిలిలో బుధవారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు పోలిశెట్టి క్రాంతి కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవళంబిస్తోందన్నారు. కార్మికులపొట్టకొట్టి బడా పెట్టుబడి దారులులను కాపాడే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయ న్నారు సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, సిఐటియు మండల అధ్యక్షులు దేవ సుధాకర్, తదితరులు మాట్లాడారు తొలుత గ్రామంలో ప్రదర్శన చేపట్టి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాతిరెడ్డి జార్జి, ఐద్వా నాయకురాలు సరిపల్లి జయప్రభ, కుల వివక్షత వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, శ్రీ వర్ధిని, రజిని అంగన్వాడీలు ఆశ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.